www.appgv.org

appgv.email@gmail.com



గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త: ముద్రించువారు

శ్రీ బి. గిరిధర్‌సింగ్

గిరిధర్‌వాణి సత్యవర్ష
9-62-77, మైన్ స్ట్రీట్,
ఇస్లాంపేట, విజయవాడ-1
ఫోన్: 0866-3294745

ఈ సంచిక ప్రాప్తిస్థానము

Copy Rights Reserved

వెల : రూ. 25/-
పోస్టేజి అదనం

శ్రీ బి. గిరిధర్ సింగ్,
గిరిధర్‌వాణి సత్యవర్ష, 9-62-77,
ఇస్లాంపేట, విజయవాడ-520 001. ✆:0866-3294745, 6545745
గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్: 08645-273373

website : www. giridharvani.org
email : info @ giridharvani.org- giridharvani@ yahoo.co.in



## పుస్తక పరిచయం

ప్రతి జీవిలో శక్తి, యుక్తుల రూపంలో divinity ఉందని, ఆ divinity పని చేయనివ్వాలని, ఆ divinity పని చేస్తుంటే జీవి మహారాజులాగా ఉంటాడని గిరిధర్ వాణి చెప్పారు. ఇది తెలియని జీవి శ్రమల పాలవుతోందని చెప్పారు. divinity ఎలా పని చేయనీయాలో తెలియజెప్పారు. గిరిధర్‌వాణి 2007వ సంవత్సరంలో (October 20th, 21st, 22nd)లలో జరిగిన దసరా మహోత్సవాలలో తెలియజేసిన విషయాలను ఈ పుస్తకంలో పొందు పరచటం జరిగింది. చదివిన ప్రతి జీవి తన divinity తో పని చేయించుకుంటూ, శ్రమ లేక "రాజు" అనే కిరీటాన్ని పొందుతాడు.

## ప్రార్థన

**సమస్తాన్ని తనలో కలిగి ఉండి**
**సమస్తమూ నిండిఉన్న**
**అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని**
**నా యజమానిగా స్వీకరిస్తున్నాను.**
**సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా**
**నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.**
**నా సమస్తానికి ప్రభువు అయిన**
**అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి**
**నా కృతజ్ఞతలు**

## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరుపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ...

-గిరిధర్ వాణి ఆనందనందనం

# Let "it" work

## ఉందిగా! దానిని పనిచేయని

## అంటే దేనిని పని చేయనీయాలి?

భగవంతుడి సృష్టిలో ఒక అద్భుతం మనిషి.

అద్భుతమైన సృష్టికర్త యొక్క అపురూప సృష్టి మనిషి.

భగవంతుడు తనదైన లక్షణాలతో, తనలాగా నిలువగల రీతిగా మనిషిని సృష్టించాడు.

తొలుత భగవంతుడి ద్వారా సృష్టించబడ్డ మనిషి, ఋణానుబంధాల ఆధారంగా మరల మరల పుడుతున్నాడు.

అయితే ఎన్నిసార్లు పుట్టినా మనిషి పని పూర్తికావట్లేదు! ఏమిటా పని? అని తెలుసుకునే ప్రయత్నం చేస్తే "...to... enjoy his capacity" "మనిషి మనిషిలానే ఉంటూ, తనలోని దివ్యత్వాన్ని, దైవత్వాన్ని అనుభవిస్తూ, ఆస్వాదిస్తూ అపరిమితుడుగా అవ్వటం! తన సర్వాన్ని తనలో కలిగి ఉండగలిగి, ఆ ఉన్నదానిని తనకు బానిసగా చేసుకుని తను రాజుగా ఉండగలగటం!"

ఈ పని చేసుకోవటం కోసమే అంటే తను, తన సమస్తాన్ని ఏకం చేసుకుని అలా ఏకమైన సామ్రాజ్యాన్ని పరిపాలిస్తూ భోగించటం కోసమే సృష్టించబడ్డాడు.

తొలుత సృష్టించబడినది ఈ పని కోసమే అయినా సృష్టిలోకి వచ్చాక అనేక ఆకర్షణలకు, బలహీనతలకు లోనై ఆ ఋణాలతో ఆ అనుబంధాలతో మరల మరల పుడుతున్నాడు కానీ తన పని అయితే పూర్తి కావట్లేదు.

ఇలా తన పని అసంపూర్తిగా ఉంది అన్న విషయం కూడా ఈ జన్మ పరంపరలో పడి క్రమేణా మరచిపోతున్నాడు మనిషి. అయితే ఏదో ఒక శుభ



ముహూర్తంలో, ఏదో ఒక రీతిలో తనకు అసంతృప్తి కలిగి, ఆ అసంతృప్తికి కల కారణం వెతుక్కోవాలని నిర్ణయించుకుంటాడు. దాని కోసం రకరకాల పద్ధతులలో అన్వేషించి, అనేక మార్గాలను ఆశ్రయిస్తున్నాడు. ఎన్ని పాట్లు పడినా పని పూర్తి కావట్లేదు. చేస్తున్నాడు, చేస్తున్నాడు, చేస్తూనే ఉన్నాడు కాని పని పూర్తి కావట్లేదు. ఎన్ని మార్గాలలో వెళ్తున్నా గమ్యం రాదేమిటి? అసలు గమ్యం ఉందా? ఎంత ప్రయత్నించినా ఫలితం రాదేమిటి? అసలు ఫలమంటూ ఉందా? అసలు పని ఎలా పూర్తి చేసుకోవాలి? అన్న సందేహాలకు సమాధానమే ఈ మూడు రోజుల భాషణం!

1. మనిషికి ఇంద్రియాలు భగవత్ ప్రసాదితాలు

మరి వాటిని పని చేయనీయాలా?

ఇంద్రియాలను మార్గం చేసుకుంటే, అవి అనేక ఆకర్షణలకు లోనై, ప్రాపంచిక విషయాలను స్వీకరిస్తూ లోన అనేక భావాలను చెరగని ముద్రలుగా వేస్తున్నాయి. అంటే ఇంద్రియాలు వేళ్ళుగా పనిచేస్తూ సృష్టిలోని వ్యర్థాలను గ్రహిస్తూ లోనున్న అంతఃకరణ చెట్టును పెంచుతున్నాయి. కానీ పని అవ్వట్లేదు. లోపల అడవులు పెరుగుతున్నాయి. దాని ద్వారా చీకటి పెరుగుతోంది. కానీ వెలుగులేదు. కాకులు కూడా దూరని కారడవి మనిషిలో పెరిగిపోతుంది కానీ దివ్యత్వం కాదు. అంటే ఇంద్రియాల ఆకర్షణ, అవి సాధించుకునే ప్రయత్నంలో ఈర్ష్య, ద్వేషం పెరిగిపోతున్నాయి. సాధిస్తే అహంకారం, లేకపోతే నిరాశ ఇలా ఎన్నో వృక్షాలు పెరిగిపోతున్నాయి.

మరి ఇంద్రియాలను నియంత్రించాలా? శిక్షించాలా?

శిక్షిస్తే ఆస్వాదన ఎలా? ఇంద్రియాలు లేకపోతే "అనుభూతి" ఉండదుగా! ఇంద్రియాలు అసలు నిరోధించబడతాయా?



నిరోధించబడవు! ఖచ్చితంగా చెప్పొచ్చు నిరోధించబడవని!

ఎందుకంటే ఇంద్రియాలను ఇచ్చిందే "అనుభూతిని" ఆస్వాదించడానికి కదా! అంటే అనుభూతిని ఆస్వాదించటానికి ఇంద్రియాలకు భగవంతుడి అనుజ్ఞ (పర్మిషన్) ఉంది. భగవంతుడి పర్మిషన్ ఉన్న దానిని ఎలా నిగ్రహించగలగడం? వాటిని నిగ్రహించలేక పోవటమే మనకు తార్కాణం. వాటి ఆస్వాదనకు భగవంతుడి అనుమతి ఉందని.

కాబట్టి జన్మజన్మలు ఇంద్రియాలను నియంత్రించటానికి ప్రయత్నించి "ఇంద్రజిత్" అయితే ఏంటట గొప్ప? నువ్వు పుట్టింది అందుకా? నీ పని అయిపోయినట్లేనా? నువ్వు ఇంక జన్మకు రానట్లేనా? మరి ఇంతకీ ఏమి చేయాలి ఇంద్రియాలను. ఇంద్రియ మార్గాలను ఆశ్రయించటమా? ఇంద్రియాలను జయించటమా? ఇంద్రజిత్ అయితే లోపల అడవులు పెరుగవు. ఓ.కె. అంటే వెలుగు పెరుగుతోందా, పెరగట్లేదుగా. నీ ఉత్సాహం, నీ శ్రమ, నీ కాలం, నీ యుక్తి, అంతా కూడా ఇంద్రియాలను జయించడానికే ఖర్చు అయిపోతున్నాయి కదా!

అంటే ఇంద్రియాలను నియంత్రించకూడదు. ఆశ్రయించకూడదు అనే అర్థమవుతోంది కదా. మరి ఏమి చేయాలి అంటే ఇంద్రియాలకు దిశా నిర్దేశం చేయాలి! ఏమని చేయాలి? ఎవరు చేయాలి?

ఇంద్రియాలకు ఆస్వాదించే గుణం, ఆస్వాదించటానికి హక్కు భగవంతుడే ఇచ్చాడు కాబట్టి, అంటే వాటి ధర్మం అదే కాబట్టి వాటిని నియంత్రించకూడదు. అలా చేస్తే ఏటికి ఎదురీదడమే అవుతుంది. అలా అని వాటిని ఆశ్రయించటానికి ఇంద్రియాలే సమస్తమూ కాదుగా. అవి ఒక మెట్టు లాంటివి. భగవంతుడి ఆస్వాదనా మందిరానికి, ఆ గమ్యానికి ఒక మెట్టు, ఒక అడుగులాంటివే కదా.



మన విశ్లేషణ ఇంద్రియాలకు దిశా నిర్దేశం చేయాలి. వాటి కర్తవ్యాన్ని గుర్తు చేయాలి అన్న దగ్గరకి వచ్చి ఆగింది.

అంటే మరి పని చేసేది పూర్తిగా ఇంద్రియాలు కావు.

మన పని ఆపేది పూర్తిగా ఇంద్రియాలు కావు.

2. మనసు మన పని చేస్తుందా? మనసును పని చేయనీయాలి! మనసుకి వాలటం అన్నది గుణం. అది దేనిమీద అంటే దాని మీద ఈగ లాగా వాలిపోతుంది. వేగంగా ప్రయాణించేది, అనంతంగా ప్రయాణించగల్గేది మనసే. మనసు వేగంగా సరైన దిశలో ప్రయాణిస్తే OK. ప్రయాణించట్లేదని నిరోధిస్తామా? దాని సహజ గుణము అది! దాన్ని ఎలా మార్చటం. అంటే దాని quality అదే కదా. అది అలా అనంతంగా ప్రయాణించటానికే కదా సృష్టించబడింది. దాని ధర్మాన్ని ఎలా మారుస్తాం? ఉప్పును తియ్యగా, పంచదారని ఉప్పుగా మారుస్తామా? సరే మనసుని స్వాధీనం చేసుకోవటం అంటే కుక్కతోక వంకరను తీయటం లాంటిదే.

మనసు లేకుండా మనిషి ఎలా పయనిస్తాడు? పయనించటం అంటే విశ్లేషించుకోవటం "ఇది నా పని, ఇది నాది కాదు" ఇలాంటి విశ్లేషణ ఎవరు చేస్తారు.

అంటే మనసు యొక్క ధర్మాన్ని, మన పనికి వాడుకోవాలి. దానికి దిశా నిర్దేశం చేయాలి.

3. బుద్ధి మన పని చేస్తుందా? దానిని పని చేయనీయాలా?

బుద్ధి లేకపోతే వివేకం ఎలా develop అవుతుంది? బుద్ధి, మనసు ప్రయాణంలోని విశేషాలను గ్రహిస్తూ, తీసుకోవాల్సిన విషయాలను తీసుకుంటూ, వదిలేయాల్సినవి వదిలేస్తూ, వివేకంగా మారాలి. తీసుకున్న విషయాలను ఎక్కడ

అనుసరించాలో అనుసరిస్తూ స్ఫూర్తిగా మారాలి. ఇలా మారాల్సిన బుద్ధిని మనం ఎలా steady (నిలకడ) చేస్తాం? మారడం బుద్ధి ధర్మం. దానిని మారకుండా బుద్ధిని ఏకాగ్రతతో ఎలా నిలుపుతాము? ప్రయాణించే మనసుని, మార్పు చెందే బుద్ధిని నిలపాలనుకోవటం సృష్టిధర్మానికి వ్యతిరేకం కదా.

మనసు ప్రయాణానికి దిశ కావాలి. బుద్ధి మార్పుపై అవగాహన ఉండాలి.

4. చిత్తాన్ని పనికి వాడాలా?

మన పనిని మనకి పదే పదే గుర్తు చేయటానికి మనకి చిత్తం కావాలి. దానిని ఆపితే మనకి "గుర్తు" తగ్గిపోతుంది. చిత్తం ధర్మం గుర్తు చేయటమే. అది మన పనిని, ఆ పనిలో బుద్ధి గ్రహించిన విశేషాలను సమయానుకూలంగా గుర్తు చేయాలి. అప్పుడే మన పని పూర్తి అవుతుంది. ఇలా మలచుకోవాల్సిన చిత్త వృత్తిని నిరోధించటం సాధ్యమా? అలా అని చిత్తాన్ని వదిలితే అది ఎన్నో విషయాలను గుర్తు చేస్తోంది.

కాబట్టి చిత్తానికి దిశా నిర్దేశం చేయాలి.

5. అహంకారాన్ని చంపాలా? పని చేయనీయాలా?

ఆస్వాదించాల్సిందే. నువ్వు (అహం) బ్రహ్మాండం అంతా ఎరుగుతూ బ్రహ్మమవ్వాల్సిందే. నువ్వు (అహం) దాన్ని చంపితే ఎవరు బ్రహ్మమయ్యేది. పని చేయనిస్తే నిన్ను పతనంలోకి తీసుకువెళ్తుంది. నిన్ను ఎదగనివ్వదు. ఎదగకుండానే, ఎదిగావని చూపించి నిన్ను మోసం చేస్తుంది.

కాబట్టి అహంకారానికి దిశా నిర్దేశం కావాలి.

6. యోగాన్ని పెంచాలా?

యోగాన్ని పెంచుతూ, యోగాన్ని అధిష్టించి, యోగీశ్వరుడివి అయితే నీ



పని అయినట్లేనా?

యోగ శక్తిని పెంచుకుంటూ ఉంటే, శక్తిని ఆస్వాదిస్తే మళ్ళీ జన్మకి రావా? మనిషిగా పుట్టటంతోనే నువ్వు యోగ్యుడివి, యోగివి. అలా అని యోగాన్ని వద్దనలా? పెట్రోలు లేకపోయినా కష్టమే. పెట్రోలు మాత్రమే ఉండి బండి, బండి చక్రాలు లేకపోయినా కష్టమే. నీ యోగానికి దిశా నిర్దేశం ఉండాలి.

7. తపస్సు చేయాలా?

తపస్సు చేస్తూ నీ స్పృహను పెంచుతావు? ఆ ఏకాగ్రత కోసం మనసు, బుద్ధిని నిరోధిస్తూ ఉంటావు? ఒక చేత్తో మనసు, బుద్ధిని ఆపి, రెండో చేత్తో స్పృహను నెడితే ముందుకు పని అవుతుంది. అనుకుంటే అది అయ్యేదేనా? రెండు చేతులతో చేస్తే అవ్వనిది ఒంటి చేత్తో అవుతుందా? ఒక వేళ అయిందే అనుకో నీ స్పృహ గుర్తించిన విషయాలను నీకు decode చేసి పెట్టటానికి నీ బుద్ధిని నువ్వే మూసి ఉంచావుగా! మరి ఎవరు decode చేస్తారు? నువ్వు ఏమి గ్రహించావో నీకే అందనప్పుడు తపస్సు చేయాలా? తపించాలి. కానీ దేనికోసం తపించాలి, దిశ తెలియాలి.

8. ఇలా అన్నిటిని దారిలో పెట్టుకోవటానికి జ్ఞానం సంపాదించాలా? చదివి తెలుసుకున్నది, విని తెలుసుకున్నది నీకు ఉపయోగపడుతుందా? ఎక్కడ ఏది apply చేసుకోవాలో తెలుస్తోందా? అలా అని చదవకుండా, వినకుండా తెలుసుకోకుండా ఉంటే కనీస జ్ఞానం కొరవడుతోంది కదా! జ్ఞానాన్ని అన్వయించుకోవటం తెలియాలి.

9. దానికి మహిమలు కావాలా? మహిమలు తెచ్చుకోవాలా?

ఎవరూ సృష్టించలేరు దేనినీ అలాగే నాశనం చేయలేరు. దేన్నైనా సృష్టించడం,



నాశనం చేయడం మనవల్ల అయ్యే పనికాదు. అటుది ఇటు, ఇటుది అటూ మార్చగల్గుతావు. అదే మహిమ అనుకోవడం తప్పు నిజం కాదుగా.

అన్ని సదుపాయాలతో, అన్ని హంగులతో ఉన్న మనిషి సృష్టే దేవుని మహిమ.

10. మరి విషయాలను విశ్లేషిస్తూ, తర్కిస్తూ తెలుసుకోవాలా? తర్కానికి అందదూ, అలా అని తర్కించకుండానూ అందదు. తర్కాన్నీ ఉండనివ్వాలి.

11. భక్తి చేయాలా?

చేస్తే సాకారమా? నిరాకారమా?

ఏదైనా భక్తి చేస్తే భక్తుడిగా ఉండిపోవటమే కానీ భగవత్ ఆస్వాదనలో తేడా వస్తుంది. ఎదుట ఉన్న పరాయి దాన్ని ఆనందించటంలో తనలోని తనదైన సొంతదాన్ని ఆస్వాదించటంలో తేడా ఉంది. అలా అని భక్తి చేయకుండాను కుదరదు.

12. శరణాగతి చేయాలా?

బానిసకే అలవాటైతే owner అవ్వటం కష్టం. అలా అని ఏ ఆశ్రయమూ లేకుండా ఎదగలేవు.

13. ప్రేమించాలా?

ప్రేమను అనుకొని ఏదేదో చేసేస్తే? అలా అని ప్రేమనే వదిలేస్తే? ప్రేమ లేనిదే ఆస్వాదన రాదు?

14. భగవంతుడిని ఎరుగుతూ ఉండాలా?

తెలుసుకుంటూ పోతే అలా పోతూనే ఉండాలి. ఎందుకంటే ఆయన అనంతుడు కదా.



ఇలా ఏది చేసినా ఏదో అయిపోతున్నాము. కానీ పని కావట్లేదు.

కేవలం మనిషి ఇంద్రియాలను జయిస్తే- ఇంద్రజిత్.

మనసును జయిస్తే- వాహనమే కోల్పోయినట్లు

బుద్ధిని నియంత్రిస్తే- వివేకం, స్ఫూర్తిగా మారదు

చిత్తాన్ని కోల్పోతే- మరుపు కలిగి- తెగిన గాలిపటంలా

అహంకారం కోల్పోతే- దీపంలో ఒత్తి లేనట్లే- ఒత్తిలేని దీపంలా.

కేవలం యోగాన్ని కలిగి- యోగిగా

తపస్సు చేసి- ఋషిగా

జ్ఞానం సంపాదించి- జ్ఞానిగా

మహిమలను గైకొని- గారడీవాడిగా

తర్కిస్తూ- తత్వవేత్తగా

భక్తిచేస్తూ- భక్తుడిగా

శరణాగతి చేస్తూ- సేవకుడిగా

ఎరుగుతూ- అన్వేషకుడిగా

ప్రేమిస్తూ- మోహమాయకు వరుడిగా

ఏదో ఒకటి చేస్తూ ఏదో అయిపోతున్నాడు మనిషి.

"మనిషి, మనిషిలానే ఉంటూ తనలో దివ్యత్వాన్ని అనుభవిస్తూ ఆస్వాదిస్తూ అపరిమితంగా ఉండగలగడం"

మరి మనం మనలాగా ఎక్కడ ఉన్నాం? ఏదో ఒకటి అయిపోతున్నాంగా ఏదో ఒకటి అయి, ఫలానా అని ముద్ర వేసుకొని ఒక భక్తుడో, యోగో, బుషో అయిపోతున్నాంగా! కాబట్టి ఏది చేసినా, దానివల్ల వచ్చిన పరిణామంతో మనిషి మనిషిలా ఉండట్లేదు.

మొదటనే తెగులు వచ్చినది.

<u>మరి ఏం చేయాలి? మనం మనలా ఉండటం అంటే?</u>

మనకి ఉన్న సరంజామా:- ఇంద్రియాలు:

మనసు, బుద్ధి, చిత్తము, అహంకారము;

ఎరుక, స్పృహ: ఇలా ఏదైనా సరే భగవంతుడిచ్చిన వరాలే కాబట్టి వాటిని నియంత్రించక్కర్లేదు. నాశనం చేసుకోనక్కర్లేదు. అవి వాటి, వాటి విశేష గుణాలతో అలరారుతూ మన సేవకులుగా ఉన్నాయి. ఏ ఒక్కదాన్నో వాడటమో, నియంత్రించటమో చేయక, వాటిని వాటి వాటి ధర్మాలను ప్రదర్శించగల్గే స్వేచ్ఛ నివ్వాలి. సహజంగా వేటి పనిని, వాటిని చేసుకోనివ్వాలి.

మనిషి వాటి పనిలో జోక్యం చేసుకోవద్దు.

మరి మనిషి చేయాల్సింది ఏమిటి?

"నేను నా పనికోసం వచ్చాను. నా పని నేను, నేనుగా ఉంటూ నాలోని దివ్యత్వాన్ని అనుభవించాలి" అన్న విషయాన్ని గుర్తులో ఉంచుకుంటే చాలు.

"నాకున్న నా సరంజామా అంతా నా శక్తి, యుక్తులే. నా శోభను పెంచేవే. అవే నా ఆస్తి, అవే నాకు మేలు చేస్తాయి నా సరంజామా అంతా నా శక్తి కిందకే. నాయుక్తి కిందకే వస్తాయి" అన్న గుర్తు సదా కలిగి ఉంటే చాలు. మనిషి ఈ గుర్తులో నిలుపుకునే పని ఒకటి చేస్తే చాలు. ఏదో పొందాలనే అన్వేషణ, దాని



కోసం ప్రయత్నం, దాని కోసం తన వస్తువులను తనే పాడుచేసుకోవటం వంటి పిచ్చి పనులు చేయుడు.

ఆ గుర్తే తన ఆస్తులను వాటి పని అవి చేసుకోనిస్తాయి. అవి వాటి వాటి ధర్మాల ప్రకారం నడుచుకొన్నప్పుడే మనిషి పని అవుతుంది. అందుకే ఇన్ని గొప్ప ఆస్తులతో సృష్టించబడ్డాడు కాబట్టే మనిషి భగవంతుని గొప్ప సృష్టి.

భగవంతుడు ఇచ్చిన ఆస్తిని సరిగా పనిచేయనిచ్చి వాడుకొని భగవంతుడుగా అవ్వటమే మనిషికి తేలిక. ఆ ఆస్తిని వాడుకొని అపరిమితంగా పెంచుకున్నవాడే విజయం పొందినట్లు వాటిని వాడక అలా నియంత్రించేసి పాతిపెట్టినా విజయం రాదు. వాటిలో కొన్ని వాడుతూ ఉంటే ఏదో ఒకటి అయిపోతాడు మనిషి.

ఇంతకీ <u>దేనిని పనిచేయనీయాలి:</u> అంటే

"భగవంతుడు మనకు ఇచ్చిన ఆస్తి, అదే మన సైన్యాన్ని తమ పనిని తాము చేసుకోనివ్వాలి. వాటిలో జోక్యం వద్దు. మనకున్న ఆస్తులన్నీ భగవంతుడి అనుమతి అనే పట్టా కలిగి ఉన్నవే" అని గుర్తుండాలి. <u>ఈ ఒక్క గుర్తునీ పని చేయనిస్తే చాలు. ఆ గుర్తే మన సరంజామాకు దిశా నిర్దేశాన్ని గుర్తు చేస్తుంది.</u> వినడానికి బానే ఉంది, అమలులో పెట్టుకోవటమే కష్టము అనిపిస్తోందా? ఆ కష్టమూ పోవాలంటే రేపు, ఎల్లుండి కూడా speech ని విని అవగాహన చేసుకుంటే ఆ కష్టం దూరమవుతుంది. దేనిని పని చేయనీయాలో తెలుసుకున్నట్లే.

దానినే ఎందుకు పనిచేయనీయాలో,

ఎలా పనిచేయనీయాలో కూడా తెలుసుకుంటే పని సులువు అవుతుంది.

2) <u>ఎందుకు పనిచేయనీయాలి?</u>

నిన్న ఏది పనిచేయాలో తెలుసుకున్నట్లు, ఇవాళ అదే ఎందుకు పని చేయాలో

తెలుసుకుందాం.

మనిషి సంతృప్తిగా బతకటం కోసమైనా కొన్ని నిజాలు తెలుసుకోవాలి.

ఏదో ఆశ పుడుతుంది మనిషిలో, అలా వద్దు control లో ఉండాలి అని బయటనుంచీ హెచ్చరింపు. దేన్ని వినాలి? control లో ఉండాలి అంటే ఎలా ఉండాలి? ఏ మార్గాన్ని అనుసరించాలి. అక్కడ నుంచీ మొదలవుతుంది అన్వేషణ. మార్గాలు ఎంచుకోవటంలో అలజడి. సరిగా వెళ్తున్నానా అనే సందేహం. పొందుతానో లేదో అనే అధైర్యం. ఇదంతా కాదు అని వదిలించుకుని బ్రతుకుదామంటే చేతకాదు. ఒకటి వదిలితే ఇంకోటి పట్టుకుంటోంది. మనసుని ఆపే బుద్ధి, మనసుకి మార్గాన్ని చూపే వివేకం, సలహా ఇచ్చే స్ఫూర్తి అన్ని నీలో ఉంటే బయట అన్వేషిస్తే కుదరదుగా. ఏదో ఒకటి చేస్తూ ఏ ఒకటో పొందితే కాదుగా. నీలో ఉన్న నీ దైవత్వమనే unit కి చేరటానికి 18 steps ఉన్నాయి. అందరూ అనేటట్లు పరంధామానికి 18 మెట్లు అయితే, నీలో ఉన్న నీ నిజధామం, నీ పరంధామానికి 18 మెట్లు ఉన్నాయి. వాటిలో ఏ మెట్టు దగ్గర ఆగినా గమ్యం రాదు. ఏ మెట్టునీ కాదన్నా ఎగురుకుంటూ వెళ్ళి ప్రయాస పడాల్సిందే. ఏ మెట్టునీ వదలక దేని మీద ఆగక అడుగువేసే లోపే తీస్తూ చకచకా నీ లక్ష్యాన్ని చేరాలి.

ఆ 18 steps

ఇంద్రియాలు (5), మనసు (6), బుద్ధి (7), చిత్తం (8), అహంకారము (9), భక్తి (10) తపస్సు (11), యోగము (12), జ్ఞానము (13), మహిమ( 14) శరణాగతి (15), ప్రేమ (16), ఎరుక (17), స్పృహ (18) (Goal:- నిత్య సుఖైకానంద స్వరూపం)

ఏ మెట్టు దగ్గర ఆగినా లాభం ఏమిటి?

ఏ ఒక్కటి మాత్రమే పనిచేసినా, పని పూర్తి కాదు. అన్నీ పని చేయాలి.



నీ దైవత్వాన్ని నువ్వు ప్రేమించాలి, దాని పట్ల భక్తితో ఉండాలి. అలా కలిగిన యోగంతో నీ మనసు ప్రయాణించాలి.

బుద్ధి → వివేకంగా అటునుంచీ స్ఫూర్తిగా ఎదగాలి.

చిత్తం నీ సైన్యాన్ని నీకు గుర్తుచేయాలి.

అహం (నీవు) వుండాలి.

ఉన్న నీ వెనకాల నీ సంపదలు పడి రావాలి

→

(జ్ఞానం, విజ్ఞానం, అనుభూతి)

నువ్వు సమస్తాన్ని నీలో ఎరుగాలి. సమస్తమూ నీవుగా అనుభవించాలి. నీ సమస్తాన్ని అనుసంధానపరిచేట్లు నీ స్పృహను కలిగి ఉండాలి. నువ్వు కేవలం దేనినీ అంటక ఉనికిగా ఉండాలి.

అలా ఉన్న నీకు దుఃఖం అంటక నిత్యమూ సుఖంగా, ఆనందంగా ఉండాలి. ఇదంతా జరగాలంటే నీ సైన్యంలో ఏ ఒక్కటి కోల్పోయినా, ఆగిపోయినా జరిగే పని కాదు. అందుకు, అందుకే అన్నీ పని చేయాలి. వాటికి దిశ తెలియాలి. తెలియాలంటే నీకు నీ లక్ష్యం గుర్తుండాలి.

3)ఎలా పనిచేయనీయాలి?

మనకున్న బలాలను సహజంగా పనిచేయనీయాలి. సహజంగా అవి ఎలా పనిచేస్తాయో తెలుసుకుందాం!

చాలా సహజంగా ఒక రోజును ఒక మనిషి ప్రారంభిస్తే...

(దేనినీ అణచకుండా, దేనినీ నిర్బంధించకుండా, తన లక్ష్యాన్ని ఒకసారి

గుర్తు చేసుకుని ప్రారంభిస్తే...)

అతని ఇంద్రియాలు తన పనికి దోహదం చేసే విషయాలనే స్వీకరిస్తాయి. స్వీకరిస్తాయి. స్వీకరిస్తాయి.

అసలు అలాంటి దోహదకర విషయాలే ఎదురవుతాయి. ఒకవేళ అభివృద్ధికి దోహదపడని విషయాలను ఇంద్రియాలు పరిత్యజిస్తాయి. అలా పరిత్యజించాలి అన్న సూచన బుద్ధి ద్వారా అందుతుంది. మనసూ ప్రయాణిస్తూ ఉంటుంది. ఆ మార్గంలో దానికి ఎదురైన ప్రశ్నలకు ఆగిపోకుండా ముందుకు వెళ్తుంది. అలా ముందుకు వెళ్ళిపోతూనే ఉంటుంది. బుద్ధి, మనసు మార్గంలో ఎదురైన ప్రశ్నలకు సమాధానం గ్రహిస్తుంది. విషయాలలో దోహదపడేవి గ్రహిస్తూ వివేకంగా మారుతుంది. అలా గ్రహించిన విషయాలను సమయానుకూలంగా మనసుకి మార్గంలో అందచేస్తూ స్ఫూర్తిగా మారుతుంది. చిత్తం ఆ విషయాలను మోయాల్సిన పని ఉండదు. ఈ స్ఫూర్తి వల్ల, ప్రమేయం లేకుండా పని జరగటం చూసి అహంకారము ప్రబలదు. ఎక్కడైనా, ఎవరైనా విషయాలలో అంటక అంటించుకోక ఉండటమే నిమిత్తమాత్రంగా ఉండటమే నిజమని చెప్తారు. అది పై ప్రక్రియ వల్ల ఏర్పడుతుంది.

ఇంద్రియాలు హద్దు మీరిపోతే బుద్ధి అనే ఖడ్గం ఉంది.

మనసు అదుపు తప్పకుండా చిత్తంలో తిరుగుతున్న నీ లక్ష్యం నీకు బాట వేస్తుంది. మనసు దారిలోని గోతులలో పడకుండా నీ వివేకం నీకు హెచ్చరిస్తుంది. నీమార్గంలో వెనక్కి తిరిగి చూసుకోకుండా నీ స్ఫూర్తి తత్క్షణమే సహకరిస్తుంది.

నువ్వు ఉన్నావు. పని నీలో జరుగుతోంది. దానంతట అదే జరుగుతోంది. దానివల్ల పని ప్రయాస కానీ, చేసానన్న ఘనతకానీ నీకు అంటదు. నీ మనసు స్వీకరించదు. దానివల్ల నీకు అహంకారము రాదు. నువ్వు (అహం) ఉంటావు కానీ



ఏ బాధ్యతా లేకుండా ఉంటావు. ఇలా నీ మనసు తిన్నగా ప్రయాణిస్తూ ఉంటూ నీదైన నీ విషయాలను నిస్వవిషయాలను ఎరుగుతూ ఉంటుంది. అంటే జ్ఞానం ప్రాప్తించబడుతోంది. కానీ జ్ఞాన సంపాదన కాదు జరిగేది. నువ్వు ఎరుగుతున్న నిజాలే నీ వెనుక జ్ఞానమై ఉంటాయి.

నువ్వు విషయాలను ఎరుగుతున్న కొద్దీ నీ మనసు సూక్ష్మమై, రాటు తేలుతుంది. స్పృహగా ఉంటుంది. మనసు ఉంటుందికానీ quantity తగ్గి quality పెరుగుతూ మరింత వేగాన్ని పుంజుకుని స్పృహ ఏర్పడుతుంది.

అంటే ఏదైనా విషయాన్ని నువ్వు ఆలోచించక, తర్కించక అప్పటికప్పుడు handle చేయగల్గుతావు.

నీకు కూడా అందని వేగంగా నీ స్పృహ విషయాన్ని అవలోకించి నీకు అందిస్తూ ఉంటుంది.

అప్పుడు ఆ స్థితిలో నీ మనసు, బుద్ధి, ఇంద్రియాలు అన్నీ కూడా ఆ స్పృహకు అధీనం అవుతాయి. ఆ స్పృహకు ఇక అడ్డులేక నీ ఆస్తులను అన్నిటినీ ఏకతాటి మీద నడిపిస్తుంది. నీలో ద్వేషం, పగ, ప్రతీకారం, అసూయ, ఇలాంటివి negative ఉండనే ఉండదు. ఉండేది నీ స్పృహే. ఉన్నాను అన్నట్లుగా ఉండే నీ స్పృహే. నీలో ప్రేమ, ఉత్సాహం పెల్లుబికి ఆనందం విరాజిల్లుతుంది. నువ్వు ఉన్నావు. నీ ఇంద్రియాలు, మనసు, బుద్ధి, చిత్తము, అహంకారము, జ్ఞానము, ప్రేమ, విజ్ఞానమూ అన్నీ ఉన్నాయి. అన్నీ ఉన్నాయి కానీ అన్ని ఉన్నావు అన్నట్లుగా ఉన్న నీతో అంటే నిమిత్తమాత్రంగా ఉన్న నీతో అంటే నీ స్పృహతో అనుసంధానాన్ని కలిగి ఉన్నాయి.

స్పృహ వాటిని maintain చెయ్యగల శక్తియుక్తులను కలిగి ఉంది. ఆ స్పృహ పని చాలా వేగవంతంగా ఉంటుంది. అక్కడ ఆలోచించటం.

అన్వయించుకోవటం, ఫలించటం అన్నీ ఏక కాలంలో జరుగుతాయి. తర్కించటం (past) ఆలోచించి plan వెయ్యటం, అన్వయించటం, ఫలించటం. అన్నీ ఒకేసారి జరగటంతో ఏదీ నిన్ను అంటదు.

అప్పుడు ఆ స్పృహగా నువ్వు కేవలం exist అవుతూ ఉంటావు ఉనికిగా. ఉన్నాను అన్న గుర్తింపుతో ఉంటావు. కానీ చేసేదంతా దానంతట అదే జరిగిపోతుంది. అంటే నీ స్పృహే చేస్తుంది.

అప్పుడు నీ బలాలు నీకు ఉపయోగపడినట్లు.

ఎప్పుడైతే plan → work out → result ఒకేసారి జరుగుతుందో అప్పుడే మనిషికి ఆశ ఉండదు. భయం ఉండదు. అసంతృప్తి ఉండదు, ఆందోళన ఉండదు.

ఎప్పుడూ సుఖంగా ఉండగల్గుతాడు. అలా ఉండగల్గినందుకు పని అంతా చేసేది నీ చైతన్యమే అయినా నిత్య సుఖైక ఆనంద స్వరూపంగా కీర్తించబడేది నువ్వేగా!

ఇది ఇలా పనిచేయనీయాలి. సహజంగా పని చేయనీయాలి. ఇలా సహజంగా పని చేయనీయడానికి ఇప్పటిదాకా మనలో పెరిగిన భావాలు అడ్డువస్తాయి కాబట్టే ఆ భావాలకు అతీతం అయ్యేలా ప్రేమ పుట్టాలి. నీలో ఉన్న నీ దైవత్వాన్ని ప్రేమించాలి. ఆ దైవత్వాన్ని ప్రేమ నింపమని అర్థించాలి. దాన్ని మన భావంతో కదిలించాలి. స్వచ్ఛమైన ప్రేమను పుట్టించమని అర్థించాలి. రోజూ అర్థిస్తూనే ఉండాలి. ఆప్రేమ, నీ దైవత్వం పట్ల ఆ ప్రేమ పెల్లుబికితే ఇప్పటిదాకా ఉన్న అడ్డులు నాశనమై freshness వస్తుంది. అలా fresh అయిన నీ చైతన్యం నీకు సహజంగా పని చేసి నీకు నిత్య సుఖైక ఆనంద స్వరూపివనే కిరీటాన్ని పెడుతుంది. భగవంతుడు ఉన్నాడా, ఎవరిని నమ్మాలి, నమ్మకూడదు ఇవన్నీ వదిలేయి. భగవంతుడు ఉన్నాలేకపోయినా నువ్వు ఉన్నావుగా. ఉన్న నువ్వు ఏడుస్తూ బ్రతకటం దేనికి? నిత్య సుఖైక ఆనంద



స్వరూపుడుగా బ్రతకవచ్చుగా! భగవంతుడు ఉన్నాడనీ, లేడనీ, ఒప్పుకోనీ, ఒప్పుకోక ఎందుకు యాతన. నీ మనసు, బుద్ధి, ఇంద్రియాలు లాంటివి ఉన్నాయి నీకు అని ఒప్పుకుంటావుగా. ఆ ఉన్నవాటిని నమ్ము. వాటిని వాటి పని చేసుకోనీ సహజంగా. సహజంగా పనిచేసుకొనే వాటికి నువ్వు పెట్టిన అడ్డులు తొలగించు. అసలు ఏవి పెట్టావో నీకే తెలీదు కాబట్టి ప్రేమించు. నీ దివ్యత్వాన్ని ప్రేమించు. దాన్ని నీలో ప్రేమ పుట్టించమను దాని పట్ల. అప్పుడు అడ్డులు తొలగిపోతాయి. నీ చైతన్యాన్ని నమ్మి సుఖైక ఆనంద స్వరూపివిగా అప్పుడు తెలుస్తుంది దేవుడు ఉన్నాడో లేడో ఉంటే ఎవరో అప్పుడు నీకు తెలుస్తుంది.

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మకీ జై!

నా సమస్తానికి ప్రభువైన

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణికి

నా కృతజ్ఞతలు

-గిరిధర్ వాణి